619) సామవరాళి

ప॥ ఏవల్ల నౌగాములిక నేవి అన్నియు నీలోనే। శ్రీవల్లభుడ నిన్ను జేరితిమి నేము॥

చ॥ సగుణనిర్గుణములును సావయవనిరవయన-। మగుదర్క వాదకలహాములు ఘనము।
జగములో చదువులును సంశయంబేకాని। తెగనీదు నీమాయ తెలియవసమా॥

చ॥ వేదమార్గము గొంత వేదబాహ్యము గొంత। పోదిమతములవారిపోరు ఘనము।
పాదైనమునిరుషులు బహుముఖములేకాని। సోదించి వొకమాట చూపంగలేరు॥

చ॥ వెస గర్మ మొకవంక విజ్ఞాన మొకవంక। పసగావు రెంటిబలవంతములును।
వసుధ శ్రీవేంకటేశ్వర నీవు గావు మిక। ముసుగు వెట్టినవాదు ముగియదెంతైనా॥